క్లుప్తంగా

కొండగట్టులో బాల్కొండ ఎమ్మెల్యే పూజలు


ఎమ్మెల్యేను సత్కరిస్తున్న ఏఈవో

కొండగట్టు(చొప్పదండి): జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి వారిని మంగళవారం నిజామాబాద్ జిల్లా బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఎన్నికల సమయంలో ఆయన కొండపై ముడుపు కట్టారు. తన కోరిక నేరవేరడంతో ముడుపు మొక్కు చెల్లించుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అర్చకులు ఆయన గోత్రా నామాలపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాలువతో సత్కరించి ప్రసాదం అందించారు. కార్యక్రమంలో ఏఈవో బుద్ది శ్రీనివాస్, అధికారులు లక్ష్మీరాజం, సంపత్ ఉన్నారు.

పోసానుకుంట కింది పొలాలకు సాగునీరు


జేసీబీతో కాలువను శుభ్రం చేస్తున్న రైతులు

సారంగాపూర్: మండలంలోని బట్టపల్లి–పోతారం గ్రామ శివారుల్లోని పోసానుకుంట కింద రైతుల పంట పొలాలకు నీరు చేరేందుకు మంగళవారం జేసీబీతో కాలువల్లో మట్టిని తొలగించి నీటిని తరలించడానికి రైతులు చర్యలు తీసుకున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీరు ఈ యాసంగికి చివరి భూములకు చేరడం కష్టతరంగా మారడంతో, రైతులు ఈ విషయాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. రైతుల విజ్ఞప్తితో స్పందించిన ఎమ్మెల్సీ జేసీబీ ఏర్పాటు చేసుకోవాలని, తాను సహకరిస్తానని పేర్కొనడంతో రైతులు జేసీబీని ఏర్పాటు చేసుకుని పంట పొలాలకు నీరు తీసుకెళ్తున్నట్లు తెలిపారు.

గొడిశెలపేటలో కంటి వైద్య శిబిరం

వెల్గటూర్: ఎండపల్లి మండలం గొడిశెలపేటలో మంగళవారం రేకుర్తి లయన్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు వందమందికి పరీక్షలు చేసి, కంటి సమస్యలు ఉన్న 25 మందిని ఉచిత ఆపరేషన్ కోసం రేకుర్తి ఆస్పత్రికి తరలించారు. కార్యక్రమంలో సర్పంచ్ మెతుకు స్వరూప, వైస్ ఎంపీపీ ముస్కు కవిత, లయన్స్ క్లబ్ జిల్లా కోర్ టీం ప్రతినిధి సామ ఎల్లారెడ్డి, వెల్గటూర్ అధ్యక్షుడు తిరుపతి, ధర్మారం అధ్యక్షుడు మునీందర్, ఏఈవో వినోద్ పాల్గొన్నారు.

సీఎం దృష్టికి బుగ్గారం అవినీతి వ్యవహారం

బుగ్గారం(ధర్మపురి): బుగ్గారం జీపీలో జరిగిన నిధుల దుర్వినియోగంపై త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి సమగ్ర సమాచారం అందించి ఫిర్యాదు చేయనున్నట్లు వీడీసీ కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి తెలిపారు.మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బుగ్గారం సర్పంచ్‌ను సస్పెండ్ చేసినందుకు జిల్లా కలెక్టర్‌కు,ఇతర ఉన్నతాధికారులకు కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కోటి రూపాలయకు పైగా నిధుల దుర్వినియోగం జరిగితే కేవలం సర్పంచ్‌ను మాత్రమే సస్పెండ్ చేశారని, బాధ్యులందరిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వీడీసీ నాయకులు నక్క చంద్రమౌళి, పెద్దనవేణి రాగన్న, దిండిగాల దేవన్న, నూర చిలుకన్న, రాజన్న, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం


ప్రమాణ స్వీకారం చేసిన కమిటీ సభ్యులు

కోరుట్ల: పట్టణంలోని రాంనగర్ అభయాంజనేయ స్వామి ఆలయ నూతన కార్యవర్గం మంగళవారం ప్రమాణస్వీకారం చేసింది. అధ్యక్షుడిగా టేకుల నరేశ్, ఉపాధ్యక్షుడిగా మాడవేని సురేశ్, ప్రధాన కార్యదర్శిగా బొమ్మెన విజయ్, కోశాధికారిగా రాచకొండ శ్రీనివాస్, సహాయ కోశాధికారిగా గాలి శేఖర్ ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో నాయకులు పుప్పాల ప్రభాకర్, ఎలిశెట్టి భూంరెడ్డి, వెంకటేశ్వర భజన మండలి ప్రతినిధులు పాల్గొన్నారు.

పదో విడత హరితహారానికి సన్నద్ధం

- మండలంలో 1.90 లక్షల మొక్కల పెంపకానికి ప్రణాళిక
- వనసర్సరీల్లో బ్యాగుల్లో మట్టిని నింపే పనులు ముమ్మరం


గంభీర్‌పూర్‌లో బ్యాగుల్లో మట్టి నింపిన ఉపాధి కూలీలు

కథలాపూర్: గ్రామాల్లో మొక్కలు నాటించి పచ్చదనం నెలకొల్పేందుకు ప్రభుత్వం ఏటా హరితహారం నిర్వహిస్తోంది. ఇప్పటివరకు తొమ్మిది విడతలుగా హరితహారం ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో మొక్కలు నాటి విజయవంతం చేశారు. పదోవిడత హరితహారం అధికారులు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామాల్లో మొక్కలు అందుబాటులో ఉంచాలని మండలంలో అధికారులు సిద్ధమవుతున్నారు.

మండలంలో 1.90 లక్షల మొక్కలు పెంపకానికి ప్రణాళిక

మండలంలో 19 గ్రామాలున్నాయి. ఊరూరా వన నర్సరీలు ఏర్పాటు చేసి అందులో మొక్కలు పెంచాలని నిర్ణయించారు. ఈ సారి హరితహారం ప్రారంభోత్సవం వరకు కనీసం 10 వేల మొక్కలు అందుబాటులో ఉంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటివరకు ఆయా వన నర్సరీల్లో 94 వేల మొక్కలు అందుబాటులో ఉండగా.. ప్రస్తుతం కొత్తగా 96 వేలు మొక్కలు తయారు చేయించాలని ఏర్పాట్లు చేస్తున్నారు.

ఉపాధిహామీ పరిధిలోనే వననర్సరీలు..

గ్రామాల్లో వననర్సరీలను ఉపాధిహామీ పథకంలోనే ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే వననర్సరీలకు మట్టిని తెప్పించారు.కూలీలతో మట్టిని శుభ్రం చేయించి ప్లాస్టిక్ బ్యాగుల్లో నింపే పనులు చేస్తున్నారు. మట్టిని నింపిన బ్యాగులను వరుసగా పేర్చడం, విత్తనాలు వేయడం, నీరు పట్టడం లాంటి పనులు చేయిస్తున్నారు. నర్సరీల నిర్వాహణ బాధ్యత గ్రామపంచాయతీలదే కావడంతో పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో వనసేవకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రతీరోజు నర్సరీల్లోనే ఉంటూ చకచకా పనులు చేయిస్తున్నారు.


పనులు పరిశీలిస్తున్న అధికారులు

అన్ని మొక్కలు అందుబాటులో ఉంచాలి



హరితహారంతో గ్రామాలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. హరితహారంలో అధికారులు, స్వచ్ఛంధ సంస్థలు పాలుపంచుకోవడంతో విజయవంతమైంది. ఈ ఏటా హరితహారంలో ప్రజలు కోరుకునే మొక్కలు పంపిణీ చేస్తే బాగుంటుంది. ప్రభుత్వం విధించిన లక్ష్యం మేరకు అన్ని రకాల మొక్కలు నాటించవచ్చు.
– కాసోజి ప్రతాప్, సిరికొండ

మొక్కల సంరక్షణపై దృష్టిసారించాలి



హరితహారంలో మొక్కలు నాటడం సంతోషకరం. విద్యుత్ వైర్ల కింద, స్తంభాల సమీపంలో మొక్కలు నాటితే అవి ఏపుగా పెరిగి వైర్లకు తగలడంతో వాటిని నరికేస్తున్నారు. దీంతో లక్ష్యం నెరవేరడంలేదు. అధికారులు ముందస్తుగా మొక్కలు నాటే స్థలాలను పరిశీలించి ఎంపిక చేయాలి. అప్పుడే హరితహారం లక్ష్యం నెరవేరుతుంది.
– పాలెపు రాజేశ్, తాండ్ర్యాల

జూన్ నాటికి మొక్కలు సిద్ధం



పదోవిడత హరితహారానికి మండలంలో 1.90 లక్షల మొక్కలను అందుబాటులో ఉంచాలని లక్ష్యం పెట్టుకున్నాం. దీనికి తగ్గట్టుగా 19 వననర్సరీలల్లో ఏర్పాట్లు జరుగుతున్నాయి. నర్సరీల్లో ప్లాస్టిక్ బ్యాగుల్లో మట్టిని నింపి విత్తనాలు పెట్టె పనులు జరుగుతున్నాయి. అన్ని సక్రమంగా జరిగితే జూన్ నాటికి వననర్సరీలల్లో మొక్కలను సిద్ధం చేస్తాం.
– రాజేందర్, ఉపాధిహామీ ఏపీవో

విద్యార్థులకు ఇంటర్ దశ కీలకం


మాట్లాడుతున్న ఎస్సై కిరణ్‌కుమార్

కథలాపూర్: విద్యార్థులకు ఇంటర్ దశ కీలకమని, మంచి లక్ష్యంతో ముందుకు వెళ్లాలని కథలాపూర్ ఎస్సై కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం కథలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ క్రైం, రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార వ్యవస్థలో సెల్‌ఫోన్ పాత్ర కీలకమని, సోషల్ మీడియాకు బానిస కావొద్దన్నారు. సోషల్ మీడియాలో వచ్చిన యాప్‌లతో కొత్త వ్యక్తులకు ఓటీపీ చెప్పవద్దన్నారు. డ్రగ్స్, మద్యంకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్ గౌసుర్ రహమాన్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

ఇబ్రహీంపట్నం: విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని ఎస్సై ఉమసాగర్ అన్నారు. మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో మంగళవారం కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టాలని కోరారు. మహిళలను ఎవరైనా వేధిస్తే షీ టీం నంబర్ 8712670783 కి సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్సైలు రాములు, సత్యనారాయణ, జగిత్యాల షీం టీం ఇన్‌చార్జి వాలీబేగ్, షీ టీం సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాఫిక్, రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

పెగడపల్లి: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు మంగళవారం ట్రాఫిక్, రోడ్డు భద్రతపై ఎస్సై సతీశ్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సతీశ్ మాట్లాడుతూ ట్రాఫిక్, రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నిబంధనలు, పాటించాల్సిన నియమాలపై వివరించారు. ద్విచక్ర వాహనాలు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవి, మనోజ్ పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో గణపతిపూజ


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

రాయికల్: మండలంలోని ఇటిక్యాల సాయప్ప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహాకుంభాభిషేకం మహోత్సవంలో భాగంగా మంగళవారం గణపతి పుణ్యాహవచనం, ధ్వజారోహన, చతుర్వేద పారాయణం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సాయప్ప చారిటబుల్‌ట్రస్ట్ చైర్మన్ నివేదిత, వైస్ చైర్మన్ హిమవంతరావు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే రైతు సమస్యలు పరిష్కారం


మాట్లాడుతున్న కొండల సాయిరెడ్డి

జగిత్యాలఅగ్రికల్చర్: పోరాటాల ద్వారానే రైతు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని భారతీయ కిసాన్‌సంఘ్ రాష్ట్ర కార్యదర్శి కొండల సాయిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో భారతీయ కిసాన్‌సంఘ్ ఆధ్వర్యంలో మంగళవారం రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1979 నుంచి ఇప్పటి వరకు రైతుల పక్షాన నిలబడి వారి సమస్యలకు పరిష్కారం వచ్చేలా చూస్తున్న సంఘం భారతీయ కిసాన్‌సంఘ్ అని తెలిపారు. రైతులు సంఘటితంగా ఏర్పడితేనే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు మాదిరెడ్డి రాజిరెడ్డి, దోనూరు రాము, చేపూరి భాస్కర్, రావు లింగారెడ్డి, ఇప్ప రాజేందర్, రాంరెడ్డి, డబ్బ రవి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు అభినందన


ఎమ్మెల్యే ను కలిసిన మెడికల్ కళాశాల సిబ్బంది

జగిత్యాల: ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను మంగళవారం జగిత్యాల మెడికల్ కళాశాల బృందం కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం మెడికల్ కళాశాల నిర్వహణపై చర్చించారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ బాలాజీ, అతిక్ ఉల్లా హుస్సేన్, నీలాదేవి, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకల్లో అంబేడ్కర్ ఫొటో పెట్టాలి

మల్లాపూర్: గణతంత్ర దినోత్సవాల్లో తప్పనిసరిగా అంబేడ్కర్ ఫొటో పెట్టాలని తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకుడు ఎర్ర రమేశ్ అన్నారు. మంగళవారం మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిగొప్ప లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని అందించిన అంబేడ్కర్‌ని స్మరించుకునే విధంగా భారత గణతంత్ర దినోత్సవాల్లో అంబేడ్కర్ చిత్రపటాలను ఉంచే విధంగా ప్రభుత్వం ఆదేశాలివ్వాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కథలాపూర్: మండలంలోని అంబారిపేట, తాండ్ర్యాల, గంభీర్‌పూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ భూమేశ్వర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉపాధ్యాయులకు సన్మానం

జగిత్యాలరూరల్: జగిత్యాల మండలం మోరపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న హెచ్‌ఎం మురళీ మనోహరచారి, ఉపాధ్యాయులు రవీష్, శైలజ, కవిత ఇటీవల బదిలీపై వెళ్లగా మంగళవారం పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు సన్మానం చేశారు. పాఠశాలకు వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి, హెచ్‌ఎం మానుపాటి బన్న, శ్రీనివాసమూర్తి, ఎస్‌ఎంసీ చైర్మన్ దేవయ్య, సంకోజి భాస్కరచారి పాల్గొన్నారు.

కల్యాణం.. వైభోగం


కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలంలోని బండ లింగాపూర్ గండి హనుమాన్ ఆలయం సమీపంలోని రామాలయం వద్ద మంగళవారం శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు–సరోజన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కల్యాణోత్సవానికి భక్తులు భారీగా తరలివచ్చారు. అర్చకులు శాస్త్రోయుక్తంగా రాములవారితో సీతమ్మ తల్లికి వివాహం జరిపించారు. అంతకుముందు ఆంజనేయున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే కుటుంబసభ్యులు ఆ తర్వాత కల్యాణంలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ వసంత, ఎంపీపీ సాయిరెడ్డి, మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత మెట్‌పల్లి, కోరుట్ల, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఎంపీపీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు తదితరులు ఉన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

రాయికల్: మండలంలోని ఇటిక్యాల మోడల్‌స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీధర్ మంగళవారం తెలిపారు. 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పాఠశాలలో 7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీ సీట్లకు సైతం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 7న ప్రవేశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు 9912552338 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

జిర్ఫ్ సేవా పురస్కార్ అవార్డులకు..

మేడిపల్లి: జిర్ఫ్ స్వచ్ఛంద సేవా సంస్థ 17వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని వివిధ రంగాల్లో సేవలందించిన పలు స్వచ్ఛంద సేవా సంస్థలు యువజన సంఘాల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంగడి ఆనంద్ కుమార్ తెలిపారు. పలు రంగాల్లో సేవలందించి వారు దరఖాస్తు చేసుకోవచ్చని, తమ సేవా కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలను 9010755367 నంబర్ కు ఫిబ్రవరి 8 లోగా పంపించాలని పేర్కొన్నారు.

ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు


రాయికల్‌లో మున్సిపల్ చైర్మన్ నివాళి


కోరుట్లలో నాయకుల నివాళి


సిరికొండలో నివాళి అర్పిస్తున్న గ్రామస్తులు

జగిత్యాలటౌన్/కోరుట్ల టౌన్/మెట్‌పల్లిరూరల్/రాయికల్/ఇబ్రహీంపట్నం/కథలాపూర్/బుగ్గారం(ధర్మపురి):నేతాజీ సుభాశ్ చంద్రబోస్ జయంతి వేడుకలు యువజన సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రం, మున్సిపాల్టీలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. భారతదేశ స్వాతంత్ర పోరాటంలో నేతాజీ పాత్ర, దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమాల్లో యువజన సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అందుబాటులో నాణ్యమైన వస్తువులు


డ్రా తీస్తున్న మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్

జగిత్యాల: 30 ఏళ్లుగా ప్రజలందరికీ అందుబాటులో ధరల్లో నాణ్యమైన వస్తువులు అందిస్తోంది యశస్వి ఎలక్ట్రానిక్స్ అని మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ గోలి శ్రీనివాస్ అన్నారు. యశస్వి ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో జగిత్యాల పొన్నాల గార్డెన్స్‌లో మంగళవారం ఫెస్టివల్ లక్కీడ్రాను తీశారు. జిల్లా కేంద్రంలో ప్రతీది అందుబాటులో ఉందని, యశస్వి ఎలక్ట్రానిక్స్‌లో సామ్‌సంగ్‌కు సంబంధించిన అన్ని బ్రాండెడ్ వస్తువులు అందుబాటులో ఉన్నాయని, తక్కువ ధరలో నాణ్యమైన వస్తువులను అందజేస్తున్నారన్నారు. అనంతరం లక్కీడ్రా చేపట్టగా ఆల్టో కే10 కారు జి.వెంకట్రావ్ గెలుపొందగా, రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ బైక్‌ను పి.విజయ గెలుపొందారు. ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్, విశ్వబ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు టీవి.సత్యం,యశస్వి ఎలక్ట్రానిక్స్ డైరెక్టర్ కోటగిరి శ్రీనివాస్, వివిధ కంపెనీల మేనేజర్లు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన ఉండాలి


మల్యాల: పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం

జగిత్యాల: బాలికలకు పరిశుభ్రతపై అవగాహన ఉండాలని సంక్షేమాధికారి భాస్కర్ అన్నారు. మంగళవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పలు కేజీబీవీ పాఠశాలల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించాలన్నారు. అనంతరం బేటి బచావో, బేటి పడావో గురించి వివరించి పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు.

బాలికలు చదువును నిర్లక్ష్యం చేయకూడదు

జగిత్యాలరూరల్: బాలికలు చదువును నిర్లక్ష్యం చేయకూడదని ఐసీడీఎస్ సీడీపీవో వీరలక్ష్మి అన్నారు. జగిత్యాల రూరల్ మండలం కల్లెడలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావోలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వర్‌రావు, ఎంపీటీసీ పర్శురాంగౌడ్, సింగిల్ విండో చైర్మన్ సందీప్‌రావు పాల్గొన్నారు.

బాలికల సంరక్షణకు కృషి చేయాలి

రాయికల్: బాలికల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంగన్‌వాడీ కార్యకర్తలు అన్నారు. బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ఇటిక్యాల, రాయికల్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలకు జాతీయ నాయకుల పేర్లు

సారంగాపూర్: మండలంలోని అర్పపల్లి, రేచపల్లి, నాగునూర్, లచ్చక్కపేట గ్రామాల్లో మంగళవారం భేటీ పడావో, భేటి బచావో పై అవగాహన కల్పించారు. చిన్నారులతో కలిసి, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు మొక్కలు నాటి వాటికి జాతీయ నాయకుల పేర్లను పెట్టారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

కోరుట్ల రూరల్: మండలంలోని జోగిన్‌పెల్లిలో మంగళవారం వికసిత్ భారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. తల్లిదండ్రులచే భేటీ పడావో, బేటీ బచావో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దుంపాల నర్సూ రాజనర్సయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శైని తదితరులు పాల్గొన్నారు.

మల్యాల: మండలకేంద్రంతోపాటు రాంపూర్‌లో వికసిత్ భారత్‌లో భాగంగా బుధవారం అంగన్‌వాడీ టీచర్లు పోషకాహార ప్రదర్శన,పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజేశ్వరి, అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సీఐగా బాధ్యతలు స్వీకరణ

బుగ్గారం: ధర్మపురి సీఐగా నూతనంగా నియమితులైన రాంనర్సింహారెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు సీఐగా విధులు నిర్వహించిన రమణమూర్తి ఐజీ విభాగానికి బదిలీకాగా, జయశంకర్ భూపాలపల్లిలో సీఐగా పనిచేస్తున్న రాంనర్సింహారెడ్డి బదిలీపై ధర్మపురికి వచ్చారు. ఈ క్రమంలో ధర్మపురి,బుగ్గారం ఎస్సైలు దత్తాత్రి,సందీప్‌లు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఫొటోగ్రాఫర్స్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

కథలాపూర్: మండలకేంద్రంలో ఫొటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీని మంగళవారం ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు. కథలాపూర్, మెట్‌పల్లి మండల జట్లు తలపడ్డాయి. కార్యక్రమంలో జెడ్పీటీసీ నాగం భూమయ్య, ఎస్సై కిరణ్‌కుమార్, ఫొటోగ్రాఫర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రవీణ్, మండలాధ్యక్షుడు గోవర్దన్, నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.

మిస్ కాల్‌తో మోదీకి మద్దతు తెలపాలి

కోరుట్ల: కొత్త ఓటర్లు మిస్ కాల్ ద్వారా ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతు తెలపాలని బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు కలాల సాయి చంద్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో నూతన ఓటర్లతో మాట్లాడారు. 7820078200 నంబర్‌కు మిస్ కాల్ ఇచ్చి మోదీకి మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కోర్టు సిబ్బందికి క్రీడలు

జగిత్యాలజోన్:గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టులో న్యాయమూర్తులు, కోర్టు సిబ్బందికి ఆటలపోటీలు నిర్వహిస్తున్నారు. మంగళవారం మహిళలకు కుర్చీఆట, టగ్‌ఆఫ్‌వార్ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ, సబ్ జడ్జి ప్రసాద్, రెండో అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ వినీల్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాటిపల్లి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చీటి రామకృష్ణారావు, పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

జగిత్యాల: పట్టణంలోని జ్యోతి హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఫిర్దోస్, విష్ణువర్ధిని, సహస్ర హైదరాబాద్‌లో ఈనెల 21, 22న జరిగిన కిక్‌బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో అత్యంత ప్రతిభ కనబర్చి కాంస్య, రజత పతకాలు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు హరిచరణ్‌రావు, శ్రీధర్‌రావు, మౌనిక రావు, అజిత్‌రావు, కరాటే మాస్టర్ పాల్గొన్నారు.

శ్రీరాములపల్లిలో క్రికెట్ టోర్నమెంట్

గొల్లపల్లి : మండలంలోని శ్రీరాములపల్లిలో కిష్టంపేట రాజిరెడ్డి–లచ్చవ్వ, నూతల గంగారెడ్డి–వెంకవ్వ జ్ఞాపకార్థం వారి మనుమలు కిష్టంపేట రమేశ్ రెడ్డి, రాంచందర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ మంగళవారం జరగగా ఏలేటి నాగరాజ్ టీం పై రేవెళ్ల సాయి టీం 16 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ సందర్భంగా విజేతలకు 10 వేలు, రన్నరప్‌కు 5 వేలు బహుమతి ప్రదానం చేశారు.